RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 శుక్రవారం05 జులై2024 పేజీలు : 6 Digital Edition

## కాంగ్రెస్ లో చేరిన ఆరుగురు
# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్::

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి

ప్రజాప్రతినిధుల వలసల పర్వం కొనసాగుతోంది. ఇప్పటివరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాంగ్రెస్లో చేరగా, రాజ్యసభ సభ్యుడు కేకే పార్టీలో చేరిన మరుసటి రోజే ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం అర్ధరాత్రి ఢిల్లీ నుంచి సీఎం రేవంత్రెడ్డి హైదరాబాద్ చేరుకున్న తర్వాత జూబ్లీహిల్స్లోని తన క్యాంపు కార్యాలయంలో వారిని కాంగ్రెస్లో చేర్చుకున్నారు. కాంగ్రెస్లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీల్లో బస్వరాజు సారయ్య, భానుప్రసాదరావు, ప్రభాకర్రావు, దండె విఠల్, బొగ్గారపు దయానంద్, యెగ్గె మల్లేశం ఉన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్రెడ్డిల సమక్షంలో సీఎం రేవంత్రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వాస్తవానికి అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్సీల చేరికపై గత నెలలోనే చర్చలు జరిగాయి. వీరంతా వారం రోజుల ముందే పార్టీలో చేరాల్సి ఉన్నా, అనివార్య కారణాల వల్ల సాధ్యం కాలేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్రెడ్డిల సమక్షంలో సీఎం రేవంత్రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వాస్తవానికి అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్సీల చేరికపై గత నెలలోనే చర్చలు జరిగాయి. వీరంతా వారం రోజుల ముందే పార్టీలో చేరాల్సి ఉన్నా, అనివార్య కారణాల వల్ల సాధ్యం కాలేదు.ఒకవైపు ఈ నెలలోనే బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండడం, మరోవైపు ఆషాఢమాసం రానుండడంతో ఆషాఢ అమావాస్యకు ముందురోజు రాత్రి వీరంతా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి చేరికతో మండలిలో కాంగ్రెస్ బలం 12కు చేరనుంది. కాగా, సీఎం నివాసానికి చేరుకోవడానికి ముందు ఆరుగురు ఎమ్మెల్సీలు దస్పల్లా హోటల్లో సమావేశమయ్యారు. అక్కడి నుంచి నేరుగా సీఎం నివాసానికి చేరుకున్నారు.

## విష సంస్కృతికి చంద్రబాబు
# బీజం వేస్తున్నారు

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:



రాష్ట్రంలో విధ్వంస రాజకీయాలకు పాల్పడుతూ విష సంస్కృతికి చంద్రబాబు బీజం వేస్తున్నారని, దీనికి ఫుల్ స్టాప్ పెట్టకపోతే భవిష్యత్లో రియాక్షన్ కూడా అదే స్థాయిలో ఉంటుందని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. దాడులు, విధ్వంసాలు ఆపాలని కోరడం లేదని, హెచ్చరిస్తున్నానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి వైఎస్సార్సీపీ శ్రేణులపై విచక్షణ రహితంగా దాడులు చేస్తున్నారని, ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని.. పైగా బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని నిప్పులు చెరిగారు.ఇది ఏ మాత్రం న్యాయం కాదని, ముఖ్యమంత్రి చంద్రబాబు పాపాలు పండుతున్నాయని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై, మంచి పాలన అందించడంపై చంద్రబాబు దృష్టి పెడితే మంచిదన్నారు. నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గురువారం వైఎస్ జగన్ ములాఖత్ ద్వారా పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా విధ్వంసక చర్యలు జరుగుతున్నాయి. కేవలం టీడీపీకి ఓటు వేయలేదన్న కారణంతో ఏకంగా ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. దొంగ కేసులు పెడుతున్నారు.

## వారాహి దీక్షలో
# సూర్యారాధన



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

సమాజ హితమే సంకల్పంగా ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ కఠోర నియమాలతో చేపట్టిన వారాహి దీక్షలో భాగంగా సూర్యారా ధన చేశారు. గత మూడు రోజులుగా సొంత నియోజకవర్గం పిఠాపురంలో పర్య టించిన అనంతరం మంగళగిరికి చేరుకున్నారు. విజ్ఞానాభివృద్ధి, సుఖ సంతోషా లకు, క్షేమానికీ ప్రత్యక్షభగవానుడైన సూర్యభగవానుడిని ఆరాధించడం భారతీయ సంస్కృతిలో భాగం. ఆరోగ్యానికి సూర్యారాధన ఎంతో అవసరమని చెబుతూ 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' అనే సూక్తిని ఆయుర్వేద నిపుణులు ప్రస్తావిస్తారు. ఆధ్యాత్మిక భావాలను అవపోసన పట్టిన పవన్ కల్యాణ్, సమాజ క్షేమాన్ని, దేశ సౌభాగ్యాన్ని ఆకాంక్షిస్తూ సూర్యారాధాన ఆచరిస్తున్నారు. ఇందులో భాగంగా గురు వారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక పూజాదికాలు నిర్వహిం చారు. ఆదిత్య యంత్రం ఎదుట వేదపండితులు మంత్రోచ్చారణల నడుమ ప్రత్యక్ష భగవానుడిని ఆరాధించారు. వేద మంత్రోక్త సూర్య నమస్కార ప్రకరణంగా వించారు. ఇంతకు ముందు పవన్ నిత్యం సూర్యనమస్కారాలు చేసేవారు. వెన్ను నొప్పితో కొద్ది కాలంగా సూర్య నమస్కారాలకు అంతరాయం ఏర్పడింది. ఇందుకు ప్రతిగా సూర్య నమస్కారాలకు సంబంధించి మంత్రసహిత ఆరాధన చేపట్టారు.

వారాహి ఏకాదశ దిన దీక్షలో భాగంగా చేపట్టిన సూర్యారాధన సందర్భంగా వేద పండితులు కోసిగంటి సుధీర్ శర్మ, హరనాథ శర్మ, వేణుగోపాల శర్మ ఈ ఆరా ధన విశిష్టతను వివరించారు. "సమాజ వికాసం, సౌభాగ్యం ఆకాంక్షిస్తూ సూర్యా రాధన చేయాలి.జీవన విధానంలో భాగమే సూర్య నమస్కారాలు. పురాణేతి హాసాల్లో దీని ప్రస్తావన ఉంది. ధర్మరాజు ప్రత్యక్ష భగవానుడిని ప్రార్థించి అక్షయ పాత్ర పొందారని మహా భారతం చెబుతోంది. శ్రీ మహావిష్ణువు సూర్యభగవానుడి నుంచి చక్రాయుధాన్ని పొందాడు. ఆరోగ్యానికి సైతం సూర్యారాధన మేలు చేస్తుం ది. బ్రిటిష్ పాలకుల ప్రభావంతో ఆది వారం సెలవు దినంగా మారింది. మన సం స్కృతిలో ఆదివారానికి విశిష్టత ఉంది. రవి వారం అని పిలిచే ఆ రోజు సూర్యుడిని ఆరాధించి పనులకు శ్రీకారం చుట్టేవారు. అందుకే ఆదివారాన్ని కృషి వారం అని కూడా అంటారని వేద పండితులు ఉద్ఘాటించారు.



# సైబర్ నేరగాళ్లు
# వల

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్::

హైదరాబాద్: క్రెడిట్ కార్డు చెల్లింపుల పేరుతో నగరానికి ఓ బాధితురాలికి సైబర్ నేరగాళ్లు వల విసిరారు. దాంతో ఆమె రూ.7.50 లక్షలు మోసపోయింది. వివరాలల్లోకి వెళితే.. హైదరాబాద్ నగరానికి చెందిన ఓ యువతికి సైబర్ నేరగాడు ఫోన్ చేశాడు. మీ క్రెడిట్ కార్డు నుంచి చెల్లించాల్సిన మొత్తం చెల్లించలేదని బెదిరించాడు. దాంతో బాధితురాలు నాకు క్రెడిట్ కార్డు లేదని చెప్పింది. అయితే కస్టమర్ కేర్తో మాట్లాడాలని సూచించి మరోవ్యక్తికి నేరగాడు కాల్ ఫార్వర్డ్ చేశాడు. అతను బాధితురాలి ఆధార్ తనిఖీ చేసి.. ముంబయి, తమిళనాడు, బిహార్తో పాటు మరోప్రాంతంలో ఆమె పేరిట క్రెడిట్ కార్డులు ఉన్నాయని, వాటి నుంచి రూ.25-30 లక్షల నగదు బదిలీ జరిగిందని బెదిరించాడు. మనీలాండరింగ్ చట్టం ప్రకారం కేసు నమోదవుతుందని భయపెట్టాడు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పొద్దని, సీబీఐ విచారిస్తున్నప్పుడు విషయం చాలా రహస్యంగా ఉంచాలని సూచించాడు.

ఆ మాయ మాటలను యువతి నమ్మింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని, తాము సూచించిన అకౌంట్కు రూ. 7.50 లక్షలు బదిలీ చేయాలన్నారు. దర్యాప్తు పూర్తయ్యాక ఆ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని చెప్పారు. దాంతో యువతి డబ్బు చెల్లించింది. బాధితురాలు తన మిత్రులతో ఈ విషయాన్ని పంచుకోవడంతో తాను మోసపోయినట్లు గ్రహించింది. న్యాయం చేయాలని సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేసిందని పోలీసులు తెలిపారు.

## ఆరుగురు ఎమ్మెల్యేల రాజీనామా ఎప్పుడు, చేస్తారు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్::

కాంగ్రెస్లో చేరిన తర్వాత సీనియర్ నేత కే కేశవరావు (కేకే) తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్లో చేరిన తర్వాత సీనియర్ నేత కే కేశవరావు (కేకే) తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరి, పార్టీ ఫిరాయించిన ఆ ఆరుగురు ఎమ్మెల్యేల సంగతేంటని 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. రాజ్యాంగం గురించి పదేపదే మాట్లాడే రాహుల్గాంధీ, దానిని నిలబెట్టడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఇతర పార్టీల్లో గెలిచిన వారిని చేర్చుకుంటూ రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. మ్యానిఫెస్టోకు విరుద్ధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్లో చేర్చుకుంటున్న రాహుల్గాంధీ.. ఫిరాయింపులను అరికడతామంటూ చెప్తున్న మాటలను దేశం ఎలా నమ్ముతుందని ప్రశ్నించారు. మ్యానిఫెస్టోపై రాహుల్కు ఏమాత్రం నమ్మకం ఉన్నా కాంగ్రెస్లో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## హైకోర్టును ఆశ్రయించిన అంబటి రాంబాబు

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్::




: తనకు కేటాయించిన గన్మెన్లను తొలగించడాన్ని సవాల్ చేస్తూ వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆయనపై గతంలో దాడులు జరిగాయని అంబటి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై పూర్తి వివరాలు అందించడానికి సమయం కావాలని ప్రభుత్వం కోరింది. దీంతో విచారణను ఈ నెల 10కి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది.

## తెలంగాణ సాయుధ పోరాటతొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆదర్శప్రాయుడని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు



మన సాక్షి గొంతుక /న్యూస్ మెదక్ ప్రతినిధి

గురువారం బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లుకొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, విముక్తి పోరాడిన మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చే వ్యక్తి దొడ్డి కొమురయ్యనేనని ఆయన పేర్కొన్నారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడని, వరంగల్ జిల్లాలో సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణ త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోశారని వారి ఆశయాలను నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సాయుధ రైతాంగ పోరాటయోధుడు దొడ్డి



## కొమరయ్యకు ఘన నివాళులు

జులై 5 మన సాక్షి గొంతుక

ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలో గల కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోరే బిక్షపతి మాజీ అధ్యక్షుడు కోరే బీరయ్య మాజీ ఉపాధ్యక్షులు మజ్జిగ నరసయ్య,కురుమ సంఘం అధ్యక్షుడు మజ్జిగ రాంబాబు, ఉపాధ్యక్షులు మజ్జిగ మల్లయ్య,ప్రధాన కార్యదర్శి బండ శివాజీ,కోశాధికారి కంబాలపల్లి మల్లయ్య,కార్యవర్గ సభ్యులు జట్ట చిరంజీవి,కురుమ కులస్తులు జిట్ట యాదగిరి,సోమయ్య,మల్లెల క్రాంతి, మజ్జిగ అశోక్ తదితరులు పాల్గొన్నారు,

## చదువులలో కూలి బిడ్డ టాప్....బాసర త్రిబుల్ ఐటీకీ ఎంపిక...!



కంగ్టి, జులై 04, మన సాక్షి గోంతుక :-



బాసర త్రిబుల్ ఐటీ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తమ ప్రతిభను చాటి పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టారని ప్రధానోపాధ్యాయులు రహీముద్దీన్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి చాకలి కీర్తన బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు రహీమొద్దీన్ తెలిపారు. తల్లిదండ్రులు నిత్యం వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ చాకలి అంబయ్య , సునీత పిల్లలను పోషించుకుంటున్న తల్లిదండ్రుల కష్టాల్ని తమ పిల్లలు వృధా పోనివ్వలేరని సంతోషం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సవాలుగా బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు స్ఫూర్తిగా నిలిచారని ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా నేర్పిన పాఠాలే తమని ఈ స్థాయికి ఎదిగేలా చేశాయని బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థి చాకలి కీర్తన తమ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కనీస వసతులు కల్పించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం




కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి

జులై 5 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఉన్న డబల్ బెడ్ రూమ్లలో బహిర్భూమికి వసతులు లేవని వెంటనే సెప్టిక్ ట్యాంకర్ నిర్మాణం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

ఆత్మకూరు మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్లలో ఉన్న సమస్యలను సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పర్యటించి అక్కడ నివాసం ఉంటున్న వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్లలో నివాసం ఉంటున్న మహిళలు బహిర్భూమికి వెళ్ళడం కోసం పాతకాలం పద్ధతులలో చెట్లు వెతుక్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు,కనీసం సెప్టిక్ ట్యాంకులు ఏర్పాటు చేయడం,డ్రైనేజీనీ నిర్మించడం కనీస బాధ్యతని అయినా ప్రభుత్వాలు విస్మరిచ్చాయని విమర్శించారు,కరెంట్ తీగలను ఇంటికి కిటికీలకు అనుకునే పద్ధతులు నిర్మాణం చేశారని ఫలితంగా వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉన్నదని తెలియజేశారు,ఇంటికి కిటికీల ప్రేమలున్నాయి తప్ప గ్లాస్ లు గానీ,చెక్కలు గాని లేవని రాత్రి వేళలో అన్నం ప్లేట్లలో పురుగులు నిండుతున్నాయని నివాసం వుంటున్నవారు ఇబ్బందుల పడుతున్నారని తెలియజేశారుతక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. సిపిఎం పోరుబాట కార్యక్రమంలో మండల కార్యదర్శి వేముల బిక్షం,మండల కమిటీ సభ్యులు చెర్కు మల్లేశం,గుండబోయిన స్వామి,తుమ్మల సత్యనారాయణ రెడ్డి,నాయకులు కందడి వెంకట్ రెడ్డి కమల్,రితీష్,డబల్ బెడ్ రూమ్ లలో నివాసం ఉంటున్న గర్దాసు లింగయ్య,లక్ష్మి మాంద్ర మహేందర్,సంతోష,రచ్చ రమేష్,భాగ్యమ్మ,కొంగర పరిసరాములు,వేముల నరసింహ,పుష్ప,అంగడి యాదగిరి,వేముల నరసింహ,భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళులు

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గలగడలాడించిన అల్లూరి సీతారామరాజు



జులై 5 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షులు పల్లపు విజయ్ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు మహోజ్వల శక్తి అని అన్నారు,అతను ప్రజల కోసం చేసిన సాయుధ పోరాటం గురించి ఎంత చెప్పిన తక్కువే అని అన్నారు,ఆనాడు బ్రిటీష్ సామ్రాజ్యాన్నే గడ గడలాడించిన వీర యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిన్నం ఏలెందర్,అల్లూరి యువజన సంఘం సభ్యులు తదితరులు తదితరులు పాల్గొన్నారు,

## గ్రామీణ వైద్యులు ఆర్ఎంపీ డాక్టర్ లపై జరిగే దాడులను వెంటనే ఆపాలి

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్: దీన దయాల్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



జులై 5 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని కూరేళ్ల గ్రామంలో కాంగ్రెస్ నేత,అనుభవ గ్రామీణ వైద్యులు,సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు,ఆర్ ఎం పి వైద్యులకు గుర్తింపు కోసం సిఫార్సులా అంటూ హేళనగా మాట్లాడిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ దీన దయాల్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఇలాంటి వ్యాఖ్యలను,పత్రిక ముఖంగా ఖండిస్తున్నామని అన్నారు, గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని ప్రొఫెసర్ కోదండరామ్ సహకారంతో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని మర్యాద పూర్వకంగా కలిసి గ్రామీణ వైద్యులకు,ఆర్ ఎం పి లకు గుర్తింపు పత్రాలను ఇవ్వాలని మరియు రాష్ట్రంలో జరుగుతున్న తనిఖీలను, దాడులను ఆపాలని గ్రామీణ వైద్యులకు మద్దతుగా నిలిచిన కోదండరామ్ ని కూడా కించపరుస్తూ మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాని అన్నారు,గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి వారిని కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,మంత్రులను,శాసన సభ్యులను,శాసన మండలి సభ్యులకు విజ్ఞప్తి చేశారు,

## కంగ్టి జడ్పిటిసికి మంత్రి ఆత్మీయ సన్మానం ..!



కంగ్టి, జూలై 04, మన సాక్షి గొంతుక :-

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల జడ్పిటిసి కోట లలిత ఆంజనేయులు కి మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపిలు సురేష్ షెట్కార్, రఘునందన్ రావు , ఎమ్మెల్యే సంజీవరెడ్డిలతో కలిసి శాలువా కప్పి ఆత్మీయ సన్మానం చేశారు. గురువారం సంగారెడ్డి లోని జిల్లా పరిషత్ లో చివరి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి లకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ.. తడ్కల్ గ్రామంను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని అధికారులు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ,జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# సుల్తానాబాద్ లో భారీ నగదు పట్టు వేత

మన సాక్షి గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో లో పెద్దపల్లి డి.సి.పి , పెద్దపల్లి ఏసిపి కృష్ణ పర్యవేక్షణలో సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు శ్రావణ్ కుమార్, నరేష్ వాహనాల తనిఖీలు నిర్వహించగా కారులో 33 లక్షల పదివేల రూపాయలు డబ్బులు తరలిస్తున్న ముగ్గురు యువకులను పట్టుకొని విచారించగా,

ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ 55 క్లబ్ , తిరంగా యాప్,82 లాటరీ అప్ ల ద్వారా బెట్టింగ్ పెడుతూ, ఆ యాప్ లను సోషల్ మీడియా ఆయన ఇంస్టాగ్రామ్ టెలిగ్రామ్ యాప్ ల ద్వారా ఫాలోవర్స్ కి బెట్టింగ్ యాప్స్ లింక్స్ పంపుతూ వాడిని ఆడేలా ప్రోత్సహిస్తూ ఆ యాప్ ని ప్రజలు ఆడేలా ప్రత్యక్షంగా వాటిని ప్రమోట్ చేస్తూ వాటి ద్వారా ఆ డబ్బులు సంపాదిస్తున్నారాని , అందులో భాగంగా మా బెట్టింగ్ యాప్ లో జమాయిన డబ్బును యూఎస్ డి టి ద్వారా బెట్టింగ్ యాప్ నుండి హైదరాబాదులో ఉన్న ఈ యాప్ల ద్వారా వచ్చే డబ్బును మార్చి గుర్తు తెలియని మనీ ట్రేడర్స్ ద్వారా ఆ డబ్బుని తీసుకొని హైదరాబాదు నుండి గోదావరిఖని కి

వస్తున్నారని వారిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

నిందితుల వివరాలు 1) నిమ్మ ధనుంజయ్ ,శ్రీకాకుళం

2) ముల్కల రాజ్ కుమార్ , గోదావరిఖని

3) చిన్న పల్లి అభిలాష్ , గోదావరిఖని.

ఇలాంటి ఆప్ లా ద్వారా డబ్బులు పోగొట్టకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచించారు.

# పాపన్నపేట మండలంలో విద్యాసంస్థల బందు విజయవంతం

నీట్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలినీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలిలీకేజ్ చేసిన వారిని తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలిఎస్ఎఫ్ఐ మండల నాయకులు నరేందర్, కృష్ణ

మన సాక్షి గొంతుక /న్యూస్
పాపన్నపేటజి

పాపన్నపేట్ మండల కేంద్రంలో విద్యాసంస్థల బంధు విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నరేందర్, కృష్ణ అన్నారు. పరీక్షల నిర్వహణలో ఎన్టిఏ విద్యాశాఖ మంత్రి పూర్తిగా విఫలం అయ్యారని నెట్ నీట్ పరీక్షల్లో జరిగిన అవకాతవకలు పేపర్ లీకేజ్ కు కేంద్ర బిందువైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని అందుకు బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి ఎన్ టి ఏ పనితీరు నీట్ నెట్ పరీక్షలు అక్రమాలు పేపర్ లీకేజ్ ని వ్యతిరేకిస్తూ గురువారం విద్యాసంస్థలు బంధు నిర్వహించచరు. న్యాయమైన సమర్థమైన పరీక్ష విధానాన్ని నిర్వహించడంలో ఎన్డీఏ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు నిరంతర ప్రశ్నాపత్రాల లీకేజీ పరీక్షల వాయిద్యాల్లో ఇది స్పష్టంగా కనిపించిందన్నారు తమ దివాన్లు నెరవేరేవరకు పోరాటం చేస్తామన్నారు ఎక్కడ విద్యార్థులు కన్యాయం జరిగిన తమ పోరాటం కొనసాగు ఉంటుందని హెచ్చరించారు ఇండియన్ రద్దు చేయాలని డిమాండ్ తోని ఈరోజు విద్యాసంస్థల బంధు నిర్వహించిందన్నారు. ఇది సంఘ పరిహార ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశంలో విద్యార్థులు చేస్తున్న పోరాటమని స్పష్టం చేశారు యుజిసి కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్టిఏ దేశంలోని లక్షణాలది మంది విద్యార్థుల జీవితాలతో పదేపదే ఆడుకుంటుందన్నారు. 2017లో ఎన్టీఆర్ ప్రవేశపెట్టడంతో విద్య కేంద్రీకరణ ఎజంటను ముందుకు తీసుకురావడానికి ప్రయత్నించిందని గుర్తుకు చేశారు. ఇది పూర్తిగా విఫలమైందని స్పష్టమైన తర్వాతే దాన్ని కూడా తొలగించడానికి వారు ఎందుకు వెనకడుగుతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు జాతీయ పరీక్షల సమగ్రహణం క్రిష్ చేయాలని విద్యాసంస్థల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని వారన్నారు ప్రభుత్వ హక్కులు లాగేసుకొని విద్యపై పూర్తిగా నియంత్రణ కోసం కేంద్రం ప్రయత్నిస్తుందన్నారు నీట్ కౌన్సిలింగ్ వెంటనే ఆపేయాలని ఇటీవల అడ్మిషన్లు భర్తీకై నెట్ స్కోర్ కంపల్సరి నిబంధన వ్యక్తి చేయాలని వారు అన్నారు కేంద్ర రాష్ట్ర విద్యా సంస్థల్లో సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వారు అన్నారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ వెంటనే విజయాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు దోపిడీకి నియంత్రణ చట్టం చేసి అధిక ఫీజుల నియంత్రణ చేయాలన్నారు.





# డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలి

రాష్టంలో మెగా డిఎస్సి ని వెంటనే నిర్వహించాలి
గ్రూప్ 2,3 పోస్టులు పెంచాలి
బిఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గడ్డం పవన్
మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ అఫ్ ఇండియా జిల్లా కమిటీ విజయ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గడ్డం పవన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో డీఎస్సీ పరీక్షలు వాయిదా వేసి మెగా డీఎస్సీని నిర్వహించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డీఎస్సీ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షలు వాయిదా వేసి రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహించి న్యాయం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు.డీఎస్సీ ఉద్యోగాలు తక్కువ వేయడం చాలా బాధాకరమని తక్షణమే 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా గ్రూప్ 2,3 ఉద్యోగాలను ఎక్కువగా కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. లేనియెడల బిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సింహాద్రి,వెంకటేష్,సంతోష్, గణేష్,ప్రణయ, భాను కుమార్ శివ,జగ్గు రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై "సెవెళ్ల మహేందర్ " ఫైర్..

హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్..
శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నా పోలీసులు లార్టీ ఛార్జి చేయడం సిగ్గుచేటు
లిబీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ లి
మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

పార్లమెంట్లో రాహుల్ గాంధీ హిందుత్వానికి వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా పోలీసులు లాఠీ ఛార్జ్...సిగ్గులేని రాహుల్ గాంధీ హిందూత్వం అంటే హింస, ద్వేషం, అసత్యం, అని మాట్లాడుతూ ప్రపంచంలోని హిందువులను అవమానించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో శాంతియుతంగా నిర్వహిస్తున్న సందర్భంగా పోలీసులు లార్టీ ఛార్జి చేయడం సిగ్గుచేటు అని పేర్కొనడం జరిగింది.లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు.. రాహుల్ గాంధీ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ స్పందించారు. ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి జవాబుదారీగా, ప్రజల గొంతుకుగా ఉండే ప్రతిపక్ష నేత.. ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. నాడు వాజ్‌పేయి, అద్వానీ, సుష్మా స్వరాజ్ లాంటి దిగ్గజాలు ఈ ప్రతిపక్ష నేత పాత్రను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తే.. నేడు అందుకు విరుద్ధంగా రాహుల్ గాంధీ వ్యవహరించారని శ్రీ వర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ తన తొలి ప్రసంగంలో బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. లోక్‌సభ వేదికగా రాహుల్ గాంధీ హిందువులపై విద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసి.. ఆయనకు హిందూ సమాజంపై ఉన్న వ్యతిరేకతను మరోసారి తన వ్యాఖ్యల్లో రుజువు చేసుకున్నారన్నారు. ప్రధాని మోదీతో పాటు బీజేపీ పార్టీపై ఉన్న ద్వేషాన్ని రాహుల్ గాంధీ మరోమారు చూపించారన్నారు. హిందువులను అవమానించడం ఇండియా కూటమికి ఇదేం కొత్తకాదని.. గతంలోనూ కాంగ్రెస్, ఆ పార్టీలోని కూటమి సభ్యులు పలుసార్లు హిందూ సమాజంతో పాటు సనాతన ధర్మాన్ని సైతం అవమానించారని శ్రీ వర్ధన్ రెడ్డి చెప్పారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హిందువులను శిక్షించే విధంగా మత హింస బిల్లును రూపొందించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని గుర్తు చేశారు. కాగా, లోక్‌సభలో హిందువులపై ద్వేషపూరిత ప్రసంగం చేసిన రాహుల్ గాంధీ.. మొత్తం హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ తాము చట్టబద్ధంగా ధర్మ పరిరక్షణకు ముందుకు సాగుతున్నామని ఇలాంటి అఘాయిత్యాలకు గాని ఏలాంటి దాడులు విద్వేషాలకు పాల్పడలేదని ఈ సందర్భంగా ఆనంద్ ముదిరాజ్ చెప్పుకొచ్చారు..

# దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,ఉద్యమ కారుడు,తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతి సందర్భంగా జనగాం జిల్లా కేంద్రంలోని కళ్లెం రోడ్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్,భవనాల శాఖ,సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లు పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 వశతాబ్దంలో ఆధిపత్యానికి,అహంకారానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య గారు తొలి అమరుడు అయ్యాడని తెలిపారు.తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య అని కొనియాడారు.భారతదేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ 23 సంవత్సరాలకే ప్రాణ త్యాగం చేస్తే,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తికోసం చేసిన పొరటంలో,దొడ్డి కొమురయ్య 19 సంవత్సరాలకే అమరుడయ్యాడన్నారు.దొడ్డి కొమురయ్య స్ఫూర్తి 1969 తెలంగాణ ఉద్యమంలో,మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సమాజానికి దారి చూపిందన్నారు.దళిత, గిరిజన, ఆదివాసిలకు భూపంపిణీ చట్టాలు రావడానికి,2013 భూసేకరణ చట్టం రావడం వెనకాల దొడ్డికొమురయ్య త్యాగం ఉందన్నారు.ఈ ప్రభుత్వం లో దొడ్డి కొమురయ్య వర్ధంతి, జయంతి లు ఘనంత నిర్వహిస్తున్నామని,హైదరాబాద్ లోని ట్యాంక్ బ్యాండ్ వద్ద దొడ్డికొమురయ్య విగ్రహం పెట్టడానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సహకారం తో కాంస్య విగ్రహం పెడుతున్నామన్నారు.దొడ్డి కొమురయ్య తెలంగాణ చరిత్రలో వీరుడిగా చిరస్థాయిలో నిలిచిపోతాడాన్నారు.ఆయన చరిత్ర ఒక కులానికో,మతానికో సంభదించింది కాదని అన్నారు.



